కంటి వెలుగుకు నిరసన సెగ

- మల్కాపూర్‌లో భూ పంపిణీ చేయాలని గ్రామస్తుల డిమాండ్
- జెడ్పీటీసీ హామీతో కొనసాగిన శిబిరం



మల్కాపూర్‌లో కంటి వెలుగు శిబిరాన్ని అడ్డుకుంటున్న గ్రామస్తులు

నిజామాబాద్ సిటీ : నిజామాబాద్ రూరల్ మండలం మల్కాపూర్(ఏ)లో మంగళవారం కంటి వెలుగు శిబిరాన్ని గ్రామస్తులు అడ్డుకున్నారు. శిబిరం ప్రారంభోత్సవానికి వచ్చిన ప్రజాప్రతినిధులను అడ్డుకుని తమకు వ్యవసాయ భూములను పంపిణీ చేస్తామని రూరల్ ఎమ్మెల్యే హామీ ఇస్తేనే శిబిరం కొనసాగుతుందని లేదంటే గ్రామంలో ఎలాంటి ప్రభుత్వ కార్యక్రమాలను జరుగనీయబోమని ఆందోళనకు దిగారు. వివరాలిలా ఉన్నాయి. రూరల్ మండలం మల్కాపూర్(ఎ) గ్రామంలో మంగళవారం కంటి వెలుగు శిబిరం ప్రారంభానికి జెడ్పీటీసీ బొల్లంక సుమలత, మండల వైస్ ఎంపీపీ అన్నం సాయిలు, గ్రామ సర్పంచ్ శేఖర్‌గౌడ్, ఎంపీటీసీ శాంతాభాయి, బీఆర్‌ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మీసాల మధుకర్‌రావులు, ఎంపీడీవోలు, కంటి శిబిరం వైద్యులు వచ్చారు. శిబిరం ప్రారంభించే సమయంలో బహుజన సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి పిట్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో గ్రామస్తులు అడ్డుకున్నారు. ఈ గ్రామ శివారులోని సర్వే నం.339లో 360 ఎకరాల భూమిని పేదలకు పంచాలని ఎన్నో రోజులుగా రూరల్ ఎమ్మెల్యే బాజిరెడ్డి గోవర్దన్, కలెక్టర్, అధికారుల చుట్టూ తిరుగుతున్నామని, ఇంతవరకు స్పందన లేదన్నారు. దాంతో మండల పార్టీ అధ్యక్షుడు, వైస్ ఎంపీపీలు కలుగజేసుకుని ఈ సమస్య పరిష్కారానికి సర్పంచ్, ఎంపీటీసీలతో రూరల్ ఎమ్మెల్యే వద్దకు రావాలని చెప్పాగా సర్పంచ్, ఎంపీటీసీలపై తమకు నమ్మకం లేదని, మండల జెడ్పీటీసీ తమను రూరల్ ఎమ్మెల్యే వద్దకు తీసుకెళ్లాలని పట్టుబట్టారు. దాంతో జెడ్పీటీసీ మాట్లాడుతూ వారంరోజుల్లో రూరల్ ఎమ్మెల్యేను కలిసేలా ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వగా గ్రామస్తులు ఆందోళన విరమించారు. అనంతరం జెడ్పీటీసీ సుమలత కంటి వెలుగు శిబిరాన్ని ప్రారంభించారు. కంటివైద్యులు గ్రామస్తులకు పరీక్షలు నిర్వహించారు. కార్యక్రమంలో మండల ఎంపీడీవో మల్లేష్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

మిషన్ భగీరథ కార్మికుల గోడు పట్టదా?



మిషన్ భగీరథ కార్యాలయం ఎదుట నిరసన తెలియజేస్తున్న కార్మికులు

నిజామాబాద్‌నాగారం : మిషన్ భగీరథ స్కీంలో భాగంగా జిల్లావ్యాప్తంగా పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు అమలు చేయాలని సీఐటీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి నూర్జహాన్, ఐఎఫ్‌టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్ పేర్కొన్నారు. జిల్లా కేంద్రంలోని మిషన్ భగీర్థ కార్యాలయం ఎదుట సీఐటీయూ, ఐఎఫ్‌టీయూ ఆధ్వర్యంలో నిరసన వ్యక్తం చేసి అనంతరం మిషన్ భగీరథ జిల్లా అధికారికి వినతిపత్రం అందజేశారు. ఈ స్కీంలో పంప్ ఆపరేటర్, లైన్‌మన్, ఫిట్టర్ ఇలా అనేక విభాగాల్లో వేలల్లో కార్మికులు పనిచేస్తున్నా వారికి కనీస వేతనాలు అమలు కావట్లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు రాజు, ప్రేమ్ తారాచంద్ జనార్దన్ స్వామి నరసయ్య పాల్గొన్నారు.

ఆశా వర్కర్లకు కనీస వేతనాలేవి..?



నుడా చైర్మన్‌కు వినతిపత్రం ఇస్తున్న ఆశవర్కర్లు

నిజామాబాద్‌నాగారం : ఆశా వర్కర్లకు కనీస వేతనం ఇవ్వాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో నుడా చైర్మన్ ప్రభాకర్‌రెడ్డికి మంగళవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నూర్జహాన్ మాట్లాడుతూ నియోజకవర్గాల శాసనసభ్యులు బడ్జెట్ సమావేశాలు సందర్భంగా ఆశ వర్కర్లకు ఫిక్స్‌డ్ వేతనం ఇవ్వాలన్నారు. కేంద్ర ప్రభుత్వం బడ్జెట్ కేటాయింపులు పెంచే విధంగా ఎమ్మెల్యేలు మాట్లాడాలన్నారు. ఎమ్మెల్యేలకు విన్నవించడానికి వెళ్తే అందుబాటులో లేకపోవడంతో నుడా చైర్మన్‌కు విన్నవించిన్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో రేణుక సుకన్య స్వప్న, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

క్లుప్తంగా

ఏకగ్రీవంగా సీనియర్ సిటిజన్ ఫోరం ఎన్నికలు

నిజామాబాద్‌నాగారం : నగరంలోని వినాయక్ నగర్ సీనియర్ సిటిజన్ ఫోరం జనరల్ బాడీ సమావేశం ఎన్నికలు మంగళవారం జరిగాయి. వినాయక్ నగర్‌లోని కమ్యూనిటీ హాల్లో జరిగిన ఎన్నికల్లో వినాయక్ నగర్ సిటిజన్ ఫోరం అధ్యక్షుడిగా పి నర్సయ్య, కార్యదర్శిగా శ్రీహరి గౌడ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. వీరితో పాటు అసోసియేట్ ప్రెసిడెంట్ దత్తురావు, వైస్ ప్రెసిడెంట్ డాక్టర్ పి సత్యనారాయణ రావు, ట్రెజరర్ ఏ గంగాధర్, ఆర్గనైజింగ్ సెక్రెటరీ జి విశ్వనాథ్ గౌడ్, కార్యవర్గసభ్యులుగా బైరయ్య ప్రకాష్, గంగాధర్ గోపాల్ రావు, గంగారాం, రవికుమార్, శంకర్ గౌడ్ తదితరులు ఎన్నికయ్యారు. ఎన్నికల అధికారులుగా ఏ రాజా గౌడ్ విపంచి నారాయణ నిర్వహించారు.

పెద్దవాల్గోట్‌లో పశువైద్య శిబిరం



సిరికొండ : మండలంలోని పెద్దవాల్గోట్ గ్రామంలో ఉచిత పశు వైద్య శిబిరాన్ని మంగళవారం నిర్వహించినట్లు మండల పశు సంవర్ధక శాఖ అధికారి బాబురావు తెలిపారు. 24 పశువులకు గర్భకోశ వ్యాధులకు పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేసినట్లు తెలిపారు. ఏడు దూడలకు నట్టల నివారణ మందులను వేసినట్లు తెలిపారు. సర్పంచ్ గంగాదాసు, ఉప సర్పంచ్ జనార్దన్, వీడీసీ చైర్మన్ భూమయ్య, వీఏలు చంద్రశేఖర్, శ్రీనివాస్ పాల్గొన్నారు.

కిరణ్‌కుమార్ పోరాటాలు మరువలేనివి



సిరికొండ : మండల కేంద్రంలో సీపీఐఎంఎల్ న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో ప్రగతిశీల యువజన సంఘం రాష్ట్ర కన్వీనర్ కామ్రేడ్ వేములపల్లి కిరణ్‌కుమార్ 32వ వర్ధంతి సభను మంగళవారం నిర్వహించారు. కిరణ్‌కుమార్ చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రజా సమస్యలపై ఆయన పోరాటాలను కొనియాడారు. పార్టీ సబ్ డివిజన్ కార్యదర్శి బాలయ్య, పీవైఎల్ జిల్లా సహాయ కార్యదర్శి కారల్ మార్క్స్, మండలాధ్యక్షుడు సాయన్న, ప్రధాన కార్యదర్శి సంజీవ్, ప్రవీన్, సురేందర్, పద్మ, భూమేష్, ఎల్లయ్య, ఇమామ్ పాల్గొన్నారు.

కార్మికుల సంక్షేమానికి కృషి



డిచ్‌పల్లి : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే సంక్షేమ పథకాలను కార్మికులకు అందేలా బహుజన లెఫ్ట్ ట్రేడ్ యూనియన్ (బీఎల్‌టీయూ) ఆధ్వర్యంలో కృషి చేస్తున్నట్లు జిల్లా నాయకులు సయ్యద్ తెలిపారు. మంగళవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలోని ఠాకూర్ సావ్‌డేకర్ బీడీ సెంటర్‌లో బీడీ ప్యాకర్లతో కలిసి బీఎల్‌టీయూ నూతన సంవత్సరం- 2023 క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. కార్యక్రమంలో డిచ్‌పల్లి ఠాకూర్ బీడీ సెంటర్ ప్యాకర్లు, నర్సింలు, శ్రీను, లింగం, వెంకటి, వాణీ, పద్మ పాల్గొన్నారు.

అవార్డు గ్రహీతలకు పాయింట్లు ఇవ్వాలి

నిజామాబాద్‌అర్బన్ : బదిలీలు, పదోన్నతులకు సంబంధించి రాష్ట్రస్థాయి, జాతీయస్థాయి అవార్డులు పొందిన టీచర్లకు ప్రత్యేక పాయింట్లు కేటాయించాలని జాతీయ, రాష్ట్ర ఉత్తమ ఉపాధ్యాయుల అవార్డు టీచర్స్ అసోసియేషన్ నాయకులు మంగళవారం జిల్లా విద్యాశాఖ అధికారికి వినతిపత్రం సమర్పించారు. హెచ్‌ఎంలకు, ఉపాధ్యాయులకు సాధారణ బదిలీల్లో జాతీయ, రాష్ట్ర ఉపాధ్యాయ్య అవార్డుకు ఎంపికైన వారికి ప్రాముఖ్యత పాయింట్లు కేటాయించాలన్నారు. వినతి పత్రం సమర్పించిన వారిలో అసోసియేషన్ నాయకులు సురేష్, శ్రీనివాస్ తదితరులు ఉన్నారు.

మానవత సదన్‌కు విరాళం

డిచ్‌పల్లి : డిచ్‌పల్లి మండల కేంద్రంలోని మానవత సదన్ విద్యార్థులతో కలిసి ఇందల్వాయి మండలం తిర్మన్‌పల్లి ఎంపీటీసీ చింతల దాస్ దంపతులు మంగళవారం సాయంత్రం పెళ్లిరోజు వేడుకలను జరుపుకున్నారు. కేక్ కట్ చేసి పిల్లలకు తినిపించారు. ఈ సందర్భంగా చింతల దాస్ దంపతులు మానవత సదన్ అభివృద్ధికి తనవంతుగా రూ.5వేలు చెక్కును అందజేశారు. కార్యక్రమంలో సదన్ కేర్‌టేకర్ రమేష్, రవి, వీఆర్‌ఏ సాయిలు, రామరాజు పాల్గొన్నారు.

బడ్జెట్లో విద్యారంగానికి నిధులివ్వాలి

నిజామాబాద్ అర్బన్ : బడ్జెట్‌లో విద్యారంగానికి నిధులు పెంచాలని తెలంగాణ విద్యార్థి పరిషత్ జిల్లా అధ్యక్షుడు కల్యాణ్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌజ్‌లో మాట్లాడుతూ ఫిబ్రవరి 3న ప్రవేశపెట్టే అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో విద్యారంగానికి అధికంగా కేటాయించాలన్నారు. సమావేశంలో ఎర్ర ప్రవీణ్, అధ్యక్షుడు అఖిల్ నికేశ్ తదితరులు పాల్గొన్నారు.

తెయూలో ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో క్రీడలు



వాల్‌పోస్టర్లను ఆవిష్కరిస్తున్న నాయకులు

తెయూ(డిచ్‌పల్లి) : తెలంగాణ యూనివర్సిటీ భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్‌ఎఫ్‌ఐ) కమిటీ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 6 నుంచి 14వ తేదీ వరకు నిర్వహించనున్న క్రీడా పోటీలను క్యాంపస్ విద్యార్థులు సక్సెస్ చేయాలని కాంట్రాక్టు అధ్యాపకులు దత్తహరి, ఫిజికల్ డైరెక్టర్ బీఆర్‌నేత కోరారు. మంగళవారం తెయూ క్యాంపస్ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల వద్ద ఎస్‌ఎఫ్‌ఐ క్రీడాపోటీల కర పత్రాలను ఆవిష్కరించారు. ఎస్‌ఎఫ్‌ఐ నిర్వహిస్తున్న పోటీల్లో క్యాంపస్ క్రీడాకారులు అధిక సంఖ్యలో పాల్గొని తమ ప్రతిభ చూపాలన్నారు. కబడ్డీ, ఖో-ఖో, క్రికెట్, షటిల్, క్విజ్ పోటీలను నిర్వహిస్తారని ఎస్‌ఎఫ్‌ఐ కార్యదర్శి శ్రీశైలం తెలిపారు. ఎస్‌ఎఫ్‌ఐ ఆధ్వర్యంలో క్యాంపస్‌లో క్రీడా పోటీలను తొలిసారిగా నిర్వహిస్తున్నామన్నారు. ప్రథమ బహుమతి రూ.1,500, ద్వితీయ బహుమతి రూ.వేయి అందజేస్తామని తెలిపారు. ఆసక్తి గల విద్యార్థులు, జట్లు ఫిబ్రవరి 5 లోపు ఎంట్రీ ఫీజు రూ. 100 చెల్లించి తమ పేర్లు రిజిస్ట్రేషన్ చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఎస్‌ఎఫ్‌ఐ రా ష్ట్ర కమిటీ సభ్యులు ప్రసాద్, వెంకటేష్, సంధ్య, సాయి ప్రసాద్, ఆదిత్య, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

జీజీ కళాశాలకు రూ.50 కోట్లివ్వాలి

నిజామాబాద్‌అర్బన్ : గిరిరాజ్ కళాశాల అభివృద్ధికి రూ. 50 కోట్లు కేటాయించాలని పీడీఎస్‌యూ జిల్లా ప్రధాన కార్యదర్శి జన్నారపు రాజేశ్వర్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో కళాశాల ఎదుట మంగళవారం ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా జన్నారపు రాజేశ్వర్ మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యధిక డిగ్రీ విద్యార్థులు చదువుకుంటున్న గిరిరాజ్ కళాశాల(అటానమస్)గా పేరుగాంచిందని కాని సౌకర్యాల విషయంలో వెనకబడి ఉందన్నారు. అలాగే ఖిల్లా కళాశాలకు కూడా నిధులివ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో కాలేజ్ నాయకులు ప్రమోద్, విజయ్, బోజెందర్ వర్ధన్, రాజేశ్వర్, అజయ్, అఖిల్, అంకిత్, విష్ణు, మహేశ్, చారి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు సంక్షేమ ఫలాలందాలి



నిజామాబాద్ నాగారం : భవన నిర్మాణ కార్మికులకు ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందాలని టీఎఫ్‌టీయూ జిల్లా అధ్యక్షుడు కల్లెడి గంగాధర్ అన్నారు. కార్మిక సంఘం ఆధ్వర్యంలో మంగళవారం కార్మికశాఖ కార్యాలయాన్ని ముట్టడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వాలు ఇప్పటికైనా 14 రంగాల కార్మికులకు సంక్షేమ పథకాలు అందించాలన్నారు. 60 ఏళ్లు నిండిన కార్మికులకు పింఛన్, ఈఎస్‌ఐ సౌకర్యం, లేబర్ కార్డు అందించాలన్నారు. ముట్టడిలో గృహ నిర్మాణ సంఘం అధ్యక్షులు వేణు, కార్యదర్శి ఎస్.కె.ఆరీఫ్, కోశాధికారి రామాంజనేయులు తదితరులున్నారు.

రెండు బైక్‌లు ఢీకొని ఒకరికి గాయాలు

మోపాల్ : మండల కేంద్రంలోని పెట్రోల్ బంక్ వద్ద మంగళవారం రాత్రి ఎదురెదురుగా వస్తున్న రెండు బైక్‌లు ఢీకొన్నాయి. ఈ ప్రమాదంలో సిద్ధార్థ తలకు గాయాలు కాగా సందీప్‌కు స్వల్పగాయాలు అయ్యాయి. సిద్ధార్థను చికిత్స నిమిత్తం స్థానిక ఆస్పత్రికి తరలించినట్లు స్థానికులు తెలిపారు.

రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయండి



డిచ్‌పల్లి : జక్రాన్‌పల్లి మండల కేంద్రంలో ఫిబ్రవరి 5న నిర్వహించనున్న గ్రామ పంచాయతీ వర్కర్స్ యూనియన్ (ఐఎఫ్‌టీయూ) రాష్ట్ర మహాసభలను జయప్రదం చేయాలని యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు దాసు కోరారు. మంగళవారం డిచ్‌పల్లి మండల కేంద్రంలో ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికుల వేతనాలు పెంచి, పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో సుమారు 36 వేల మంది పంచాయతీ కార్మికులు పనిచేస్తున్నారని వారందరికీ పీఎఫ్, ఈఎస్‌ఐ సౌకర్యాలను వర్తింపజేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో డిచ్‌పల్లి మండల యూనియన్ జిల్లా కార్యదర్శి జేపీ గంగాదర్, మండల నాయకులు రాజేశ్వర్, నవీన్, గంగాదర్, దుర్గమ్మ, తదితరులు పాల్గొన్నారు.

'కంటి పరీక్షల్లో నిర్లక్ష్యం వద్దు'



సిరికొండ : మండలంలోని న్యావనంది, కుర్దుల్‌పేట్ గ్రామాల్లో కొనసాగుతున్న కంటివెలుగు శిబిరాన్ని డిప్యూటీ డీఎంహెచ్‌వో తుకారాం రాథోడ్ మంగళవారం పరిశీలించారు. సిబ్బందికి ఆయన పలు సూచనలు చేశారు. 18 ఏళ్లు పైబడిన వారందరికి శ్రద్ధగా కంటి పరీక్షలు జరపాలని, వికలాంగులు ఉన్నట్లయితే ట్రాన్స్‌పోర్టు సౌకర్యం ఏర్పాటు చేయాలని ఆయన తెలిపారు. మెడికల్ ఆఫీసర్ అరవింద్, సీహెచ్‌వో అనంత్‌రావు, సూపర్‌వైజర్లు, ఎఎన్‌ఎంలు, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు ఉన్నారు.

ఏసీడీ చార్జీలను రద్దు చేయాలి



నిరసన తెలుపుతున్న సీపీఐఎంఎల్ నాయకులు

ఖలీల్‌వాడి : ఏసీడీ పేరుతో ప్రజలపై వేస్తున్న అదనపు చార్జీలను ప్రభుత్వం తక్షణమే ఉపసంహరించుకోవాలని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా జిల్లా కార్యదర్శి (ఇన్‌చార్జి) వనమాల కృష్ణ డిమాండ్ చేశారు. పార్టీ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ప్రభుత్వ ఐటీఐ నుండి వర్ని చౌరస్తాలో ఉన్న విద్యుత్ కార్యాలయం వరకు ర్యాలీ నిర్వహించి ధర్నా చేసి ఎస్‌ఈకి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వనమాల కృష్ణ మాట్లాడుతూ రాష్ట్రంలో ప్రజలపై ఏసీడీ (అడ్వాన్స్ కంజప్షన్ డిపాజిట్) పేరుతో వేస్తున్న అదనపు భారాన్ని సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా పార్టీ తీవ్రంగా ఖండిస్తుందన్నారు. సీపీఐ (ఎంఎల్) ప్రజాపంథా రాష్ట్ర నాయకులు వి. ప్రభాకర్ మాట్లాడుతూ వ్యవసాయ మోటార్లకు విద్యుత్ కోతలు కొనసాగుతున్నాయని ఆరోపించారు. కార్యక్రమంలో సీపీఐ (ఎం.ఎల్) ప్రజాపంథా జిల్లా నాయకులు వెంకన్న, దేవరాం, పీవోడబ్ల్యూ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గోదావరి, సంధ్యారాణి, ఏఐకేఎంఎస్ జిల్లా కార్యదర్శి కిషన్, ఏఐకేఎస్ జిల్లా కార్యదర్శి గంగాధర్ ఉన్నారు.


ఖేలో ఇండియాలో విద్యార్థుల సత్తా



క్రీడాకారులను అభినందిస్తున్న హెచ్‌ఎం శ్రీకాంత్, ఉపాధ్యాయులు తదితరులు

మోపాల్(నిజామాబాద్‌రూరల్) : ఇటీవల హన్మకొండలో జరిగిన ఖేలో ఇండియా అండర్-17 బాలికల ఫుట్‌బాల్ పోటీల్లో కేర్ ఫుట్‌బాల్ అకాడమీ తరఫున ఆడి ఉత్తమ ప్రదర్శన కనబర్చిన నగర శివారులోని బోర్గాం(పి) జడ్పీహెచ్‌ఎస్ విద్యార్థినులను మంగళవారం పాఠశాలలో అభినందించారు. పాఠశాలల నుంచి లహరీ, చైతన్య, శ్రీవిద్య, నిస్సీ, విజయలక్ష్మి పోటీల్లో పాల్గొని జట్టు గెలుపులో కీలక పాత్ర పోషించారు. ఫైనల్ మ్యాచ్‌లో కేర్ ఫుట్‌బాల్ అకాడమీ జట్టు 9 గోల్స్ సాధించగా, తెలంగాణ స్పోర్ట్స్ స్కూల్ 8 గోల్స్ సాధించింది. ఒక గోల్ తేడాతో కేర్ ఫుట్‌బాల్ అకాడమీ జట్టు విజయం సాధించింది. జట్టు గెలుపులో కీలకంగా వ్యవహరించిన పాఠశాల విద్యార్థినులకు ట్రోఫీతోపాటు ప్రశంసాపత్రాలు, మెడల్స్ అందజేసి హెచ్‌ఎం శ్రీకాంత్, పీడీ అబ్బయ్య, ఉపాధ్యాయులు అభినందించారు.

తైక్వాండో క్రీడాకారులకు అభినందన



క్రీడాకారులను అభినందిస్తున్న కలెక్టర్

నిజామాబాద్ నాగారం : రాష్ట్రస్థాయి తైక్వాండోలో ఇటీవల పతకాలు సాధించిన జిల్లా క్రీడాకారులను కలెక్టర్ నారాయణరెడ్డి మంగళవారం ప్రత్యేకంగా నూతన కలెక్టరేట్ కార్యాలయంలో అభినందించారు. జిల్లా తైక్వాండో చైర్మన్ బస్వా లక్ష్మీనర్సయ్య, ప్రధాన కార్యదర్శి కోచ్ మనోజ్ ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి తైక్వాండో క్రీడల్లో గోల్డ్, సిల్వర్, బ్రాంజ్ మెడల్స్ సాధించిన విద్యార్థులను కలెక్టర్ నారాయణ రెడ్డి అభినందించారు. విద్యార్థులు క్రీడల్లో రాణించడం అభినందనీయమన్నారు. రాష్ట్ర స్థాయిలో 18 గోల్డ్ మెడల్, 4 సిల్వర్ మెడల్స్, 7 బ్రాంజ్ మెడల్స్ సాధించారు.

పౌష్టికాహారంతోనే సరైన ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న డాక్టర్ రాజేశ్వర్

డిచ్‌పల్లి : బలమైన తీసుకోకపోవడం వల్ల ముఖ్యంగా పిల్లలు, గర్భిణులు, మలేరియా లాంటి తీవ్ర జ్వరాల బారిన పడిన వారిలో రక్తహీనత (ఎనీమియా) వ్యాధి వస్తుందని డాక్టర్ రాజేశ్వర్ తెలిపారు. సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ ఆధ్వర్యంలో మంగళవారం డిచ్‌పల్లి మండలం ధర్మారం(బి) గ్రామంలోని సాంఘిక సంక్షేమ గురుకుల బాలికల పాఠశాల/కళాశాలలో హిమోగ్లోబిన్ స్క్రీనింగ్, రక్తహీనత-ఋతుస్రావ పరిశుభ్రతపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేశ్వర్ మాట్లాడుతూ ఐరన్ శాతం ఎక్కువగా ఉండే ఆహారం తీసుకోవడం ద్వారా రక్తంలోని హిమోగ్లోబిన్ శాతం పెరుగుతుందన్నారు. కిశోర బాలికలు ఋతుస్రావ పరిశుభ్రతపై అవగాహన ఉండాలని డాక్టర్ సుజాత అన్నారు. హిమోగ్లోబిన్ స్క్రీనింగ్ నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ బి.సంగీత, సర్పంచ్ మమత, వైస్ ప్రిన్సిపాల్ డి.కిషన్, బర్దిపూర్ సొసైటీ చైర్మన్ రామకృష్ణ, స్టాఫ్ నర్సు సౌందర్య, సూర్య హెల్త్ ఆర్గనైజేషన్ చీఫ్‌కోఆర్డినేటర్ రాజేంద్రకుమార్, విక్రమ్, వినోద్, అఖిల్ తదితరులు పాల్గొన్నారు.

వేంకటేశ్వర స్వామి ఆలయంలో ఉత్సవాలు ప్రారంభం



సిరికొండ : మండలంలోని తూంపల్లి ఎదురుకొండ శ్రీలక్ష్మి వెంకటేశ్వరస్వామి బ్రహ్మోత్సవాలు మంగళవారం అంగరంగ వైభవంగా ప్రారంభమయ్యాయి. ఉత్సవాల్లో భాగంగా దేవేరుల ఉత్సవమూర్తులను గ్రామంలో ప్రధాన వీధుల్లో పల్లకీ సేవ నిర్వహించారు. అనంతరం గుట్ట పైకి తీసుకెళ్లారు. అర్చకులు ఆలయంలో వివిధ రకాల పూజలు చేశారు. భక్తులకు తీర్థ ప్రసాదాలు అందచేశారు. సర్పంచ్ పల్లె బాలమణి మల్లేశ్, మాజీ సర్పంచ్ దేవరాజు, ఆలయ కమిటీ సభ్యులు, గ్రామాభివృద్ధి కమిటీ సభ్యులు గ్రామస్తులు పాల్గొన్నారు.

సమాచారం..

నేడు ఐలమ్మ విగ్రహావిష్కరణ

డిచ్‌పల్లి : మండలంలోని డిచ్‌పల్లి ఖిల్లా గ్రామంలో బుధవారం చాకలి ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరించనున్నట్లు డిచ్‌పల్లి రజక ఐలమ్మ యూత్ అసోసియేషన్, రజక సంఘం సభ్యులు మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. ధర్పల్లి జెడ్పీటీసీ బాజిరెడ్డి జగన్ ముఖ్య అతిథిగా హాజరై ఐలమ్మ విగ్రహాన్ని ఆవిష్కరిస్తారన్నారు.

బంగారం ధరలు (10గ్రాములు)

24 క్యారెట్స్	58,150	వెండి (కిలో)	71,300
22 క్యారెట్స్	53,600	- నిజామాబాద్ బిజినెస్	

కూరగాయల ధరలు (రూ.)

	హోల్‌సేల్	రిటైల్		హోల్‌సేల్	రిటైల్
టమాట	8	15	క్యాప్సికం	30	50
బెండకాయ	60	80	గాజరుగడ్డ	25	40
బీరకాయ	50	70	పచ్చిమిర్చి	35	50
దొండకాయ	30	50	దోసకాయ	30	50
బీర్నిసుకాయ	30	50	ఆలుగడ్డ	20	40
కాకరకాయ	30	50	గోబిగడ్డ	10	20
వంకాయ	35	50	గోబిపువ్వు	15	30
పాలకూర	20	40	బీట్‌రూట్	20	40
మెంతికూర	40	60	గోరు చిక్కుడు	40	60
కొత్తిమీర	30	50	చిక్కుడుకాయ	40	60
పుదీనా	40	60			

- ఇందూరు

మాంసం ధరలు (రూ.)

చికెన్	ధరలు (కిలోకు)	డ్రెస్స్‌డ్	220
		లైవ్	180
స్కిన్‌లెస్	260	మటన్	750

వెండితెర తెలుగు/హిందీ/ఇంగ్లీష్



ఉషా ప్రసాద్ మల్టీప్లెక్స్ (గీతా ఏషియన్)
స్క్రీన్-1-పఠాన్ (హిందీ)-10.35,1.30,4.20 7.15,10.10
స్క్రీన్-2- వాల్తేరు వీరయ్య -10.20 వీరసింహారెడ్డి -1.25, 10.30 హంట్-(తెలుగు)-7.40
స్క్రీన్-3- వాల్తేరు వీరయ్య -1.30,4.30,7.30

పీవీఆర్ మల్టీప్లెక్స్ (వేణు మాల్)
స్క్రీన్-1 -పఠాన్ - (హిందీ),9.30,12.45 4.00,7.15,10.30
స్క్రీన్-2 పఠాన్-(హిందీ)-10.00,1.15 7.45,11.00 -పఠాన్-(తెలుగు).4.30
స్క్రీన్-3- వాల్తేరు వీరయ్య -10.15,1.35 7.20,10.40 -వాలెంటైన్స్ నైట్-(తెలుగు)-4.55
స్క్రీన్-4- హంట్-(తెలుగు),10.15,10.50 మల్లికాపురం(తెలుగు),1.15 వీరసింహారెడ్డి,3.50 వారసుడు,7.20

దేవి	వీరసింహారెడ్డి
నటరాజ్	పఠాన్(హిందీ)
లలితామహల్	వాల్తేరు వీరయ్య
శ్రీదేవి	ధమాకా
విజయ్	పఠాన్ (తెలుగు)

పంచముఖి హనుమాన్ ఆలయంలో ఉత్సవాలు



నిజామాబాద్ సిటీ : నగరంలోని వినాయక్‌నగర్ శ్రీ పంచముఖి వీరాంజనేయ స్వామి ఆలయంలో నేటినుంచి శుక్రవారం వరకు పలు కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆలయ కమిటీ తెలిపింది. ఆలయంలో ధ్వజస్తంభ, విజయ గణపతి, శ్రీ దత్తాత్రేయ, నవగ్రహ, సంతాన నాగేంద్రుల విగ్రహాల ప్రతిష్ట, కుంభాభిషేకం జరుగుతుందని కమిటీ సభ్యులు తెలిపారు. కార్యక్రమంలో భాగంగా నేడు(బుధవారం) వినాయక్‌నగర్ హనుమాన్ జంక్షన్ పంచముఖి వీరాంజనేయ ఆలయం వరకు విగ్రహాల ఊరేగింపు జరుగుతుందన్నారు. విగ్రహ ప్రతిష్ట, శ్రీ క్షేత్రం నాచారం గుట్ట మధుసూదనానంద సరస్వతి స్వామి చేతుల మీదుగా జరుగుతుందన్నారు.

డబుల్ ఇళ్ల పంపిణీ ఎప్పుడో?

ఖలీల్‌వాడి : ఇళ్ల ఇళ్లు నిర్మించినప్పటికీ పంపిణీ చేయలేని స్థితిలో ఉన్న ప్రభుత్వ పనితీరును నిరసిస్తూ ఈనెల 3న మున్సిపల్ ఆఫీస్ ఎదుట ధర్నా నిర్వహిస్తున్నట్లు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు మల్యాల గోవర్ధన్ పేర్కొన్నారు. మంగళవారం నాందేవాడలోని సీఐటీయూ కార్యాలయంలో ప్రసంగించారు.